క్లుప్తంగా

దోమల నివారణకు ఫాగింగ్



ఫాగింగ్ చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో దోమల నియంత్రణకు శనివారం రాత్రి మున్సిపల్ సిబ్బంది మిర్యాలగూడ పట్టణంలో ఫాగింగ్ పనులు చేపట్టారు. ఈ పనులను కమిషనర్ యూసుఫ్ పరిశీలించి మాట్లాడుతూ ప్రజావాణిలో పలువార్డుల నుంచి దోమల నియంత్రణకు వచ్చిన దరఖాస్తుల్లో భాగంగాలీ ఫాగింగ్ పనులను ముమ్మరం చేసినట్లు తెలిపారు. మురికివాడల్లో, ప్రధాన మురుగు కాలువలు ఉన్న పరిసరాల్లో ఫాగింగ్ చర్యలు ముందస్తుగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి



మల్సూర్, జానిలను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

వేములపల్లి : గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దోరెపల్లి మల్సూర్, ఎండీ జానీలు ఉన్నారు. శనివారం మాడుగుపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన సంఘం జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ రసూల్, నిమ్మల వెంకన్న, నూకపంగా శ్రీనివాస్, పాదిల నాగరాజు, మోహన్, ఉపేందర్, లక్ష్మణ్, సైదిరెడ్డి, అక్బర్, అఫ్జల్, సైదులు, మధు, నాగేందర్, జానిపాషా పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

దేవరకొండ : దేవరకొండ పట్టణానికి చెందిన గంజి శ్రీనివాస్ దంపతుల కుమార్తె హర్షిని ఇటీవల విడుదలైన బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించింది. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సభ్యులు హర్షినికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, చిలుకూరి నిరంజన్, వనం భిక్షమయ్య, గాజుల రాజేష్, శ్యాంసన్, పగిడిమర్రి శ్రీనయ్య, శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మర్రి తిరుపతయ్య సతీమణి మర్రి రంగమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎండీ. సయ్యద్‌లు సందర్శించి ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, గువ్వల వెంకటయ్య, షమీం, మట్టయ్య, నరసింహారెడ్డి, రాములమ్మ, లక్ష్మి, సైదమ్మ, లింగమ్మ తదితరులున్నారు.

పీడీఎస్ బియ్యం రవాణా కేసులో నలుగురు అరెస్టు

మిర్యాలగూడ అర్బన్ : అక్రమంగా పీడీఎస్ బియ్యం లారీలో తరలిస్తూ వాడపల్లిలో పట్టుబడిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖరా రాజు తెలిపారు. శనివారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ.. నేరెడుచర్ల, హుజూర్‌నగర్‌ల నుంచి పిడుగురాళ్లకు లారీలో బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో వాడపల్లి పోలీసులు జానపహాడ్ రోడ్డులో తనిఖీలు చేస్తున్న సమయంలో లారీని ఆపకుండా బారికేడ్లను తోసుకుంటూ వెళ్లిపోయారు. ఆ లారీ వెంబడించిన పోలీసులు వాడపల్లి బ్రిడ్జిపై కంటైనర్‌ను అడ్డుగా పెట్టి లారీని ఆపారు. అందులో 22 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నాయని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా ఆర్ఐ నవి సహకారంతో రేషన్ డీలర్లు పాండయ్య, చంద్రశేఖర్, సత్యనారయణలు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారని గుర్తించి వారితో పాటు లారీ డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసులో పిడుగురాళ్లకు చెందిన మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు.

ఇటుక బట్టీలకు చెరువు మట్టి

- అనుమతుల్లేకుండానే తరలింపు
- రాత్రి పూట టిప్పర్ల ద్వారా రవాణా
- బురదమయంగా రహదారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

వేములపల్లి : పంట పొలాలను సారవంతం చేసేందుకు ఉపయోగించిన చెరువు మట్టి దళారులకు కాసుల పంట పండిస్తుంది. వేములపల్లి మండలంలోని గంధ్రవారిగూడెం సమీపంలో ఇటుక బట్టీ వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, పంచాయతీల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే చెరువులో మట్టి తవ్వకాలు జరుపుతూ ఆదాయానికి గండి కొడుతున్నారు. చెరువుల్లో లభించే సారవంతమైన మట్టితో నాణ్యమైన తేలికపాటి (లైట్ వెయిట్) ఇటుక తయారవుతుంది. చెరువు మట్టితోపాటు బూడిద ధాన్యం ఊకను ఇటుక తయారీకి ఉపయోగిస్తారు. చెరువు మట్టి నాణ్యతను గుర్తించిన ఇటుక బట్టీ నిర్వాహకులు చెరువు మట్టిని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా బట్టి నిర్వహణ ప్రదేశంలోని పంట పొలాలను లీజుకు తీసుకోని రైతులకు కొంత సొమ్ము అప్పజెప్పి గుట్టలుగా, రాసులుగా పోసుకుంటూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఇంతా తతంగం జరుగుతున్నా ఆయా శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ అక్రమార్కులకు ఊతమిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఆయా శాఖల అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.



చెరువు మట్టిని తరలిస్తుండగా టిప్పర్ డ్రైవర్లతో వాగ్వాదానికి దిగుతున్న స్థానికులు



చెరువు మట్టిని తరలిస్తుండడంతో అధ్వానంగా మారిన రోడ్డు

అధ్వానంగా రోడ్లు

టిప్పర్ల నిండా చెరువు మట్టిని తరలిస్తున్న సమయంలో నల్లమట్టి రోడ్డుపై పడుతుండడంతో అధ్వానంగా తయారై వర్షం పడినప్పుడు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో ఇలాంటి రోడ్లపై నడవాలంటే పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి ఇటుక బట్టి వ్యాపారస్తులకు వరంగా మారింది. చెరువు మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తి చూస్తుండడంపై పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విచ్చలవిడిగా చెరువు మట్టి రవాణా

చెరువు మట్టి విచ్చలవిడిగా టిప్పర్ల ద్వారా రవాణా చేస్తున్నారు. దీంతో రోడ్లపై మట్టి పడుతూ బురదగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలి.



– పుట్ట దశరథ, గంధ్రవారిగూడెం

అనుమతులు ఎవరికీ ఇవ్వలేదు

చెరువు మట్టిని తరలించడానికి ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. అక్రమంగా చెరువు మట్టిని తరలించినా, డంపులుగా పోసినా కఠిన చర్యలు తీసుకుంటాం.

– పద్మ, తహసీల్దార్

మిర్యాలగూడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : స్వచ్ఛ పట్టణంగా మిర్యాలగూడను తీర్చిదిద్దేందుకు ప్రధాన భూమిక పారిశుద్ధ్య కార్మికులదేనని, అందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాగర్ రోడ్డులోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, రైతు మార్కెట్, మున్సిపల్ కాంప్లెక్స్, రాజీవ్ చౌక్, డాక్టర్ కాలనీలు అనునిత్యం రద్దీగా ఉంటాయని, ఆయా ప్రాంతాల్లో చెత్త అనేది లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ప్రజలు అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలు, ఖాళీ స్థలాల్లో ఫాగింగ్ వంటి చర్యలను చేపట్టాలన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఆగస్టు 15వ తేది వరకు మున్సిపాలిటీలో చెత్తా అనేది లేకుండా ఉంచాలన్నారు. పనిచేసే ప్రతి కార్మికుడికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, మీకు ఏ సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నేత వస్కుల మట్టయ్యలతో పాటు జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులున్నారు.



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పదవీకాలం ముగిసినా ప్రజాసేవలోనే ఉండాలి



మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజాప్రతినిధులుగా పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఈనెల 3వ తేదితో ఐదేళ్ల పదవికాలం పూర్తి చేసుకున్న తాజా మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, తాజా మాజీ జెడ్పీటీసీ ఆంగోతు సూర్యభాషానాయక్‌లతో పాటు ఎంపీటీసీలకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషి చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజాప్రతినిధులు పదవిని బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా మంచి పరిపాలనను అందించినట్లయితే ప్రజలు ఎప్పటికి మరచిపోయాయన్నారు. ఐదేళ్ల పాటు మండల అభివృద్ధికి పాటు పడిన ప్రజాప్రతినిధులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేశానని, మునుముందు కూడా చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బోనగిరి రమేష్, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణరాజు, కాంగ్రెస్ పార్టీ హాలియా టౌన్ అధ్యక్షుడు వెంపటిశ్రీనివాస్, అల్వాల మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు చెప్పేందుకు పిల్లలేరి!

- ఉన్న ఇద్దరు గైర్హాజరు
- ఒంటరిగా కూర్చున్న ఉపాధ్యాయుడు



విద్యార్థులు రాకపోవడంతో ఒక్కడే కూర్చున్న ఉపాధ్యాయుడు

అడవిదేవులపల్లి : మండలంలోని గందేవానితండా పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. శనివారం రోజు ఆ ఇద్దరు విద్యార్థులు రాకపోవడంతో ఉపాధ్యాయుడు ఒక్కడే పాఠశాలలో కూర్చున్నాడు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

దేవరకొండ : పర్యావరణ పరిరక్షణ అందిరి బాధ్యత అని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు.శ నివారం కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, అందుకు చెట్ల పెంపకం వంటి అంశాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామరాజు, అధ్యాపకులు బాల, లింగమయ్య, కోటయ్య, రేణుక, విద్యార్థులు, తదితరులున్నారు.



కళాశాలలో మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ రవి

హాస్టళ్లకు నాణ్యమైన బియ్యం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

దేవరకొండ : గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు సరఫరా చేస్తున్న బియ్యంలో నాణ్యత కొరవడిందని ఆయన ఆరోపించారు. నాసిరకమైన బియ్యం ఇవ్వడం వలన విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎనిమల్ల సాయి, బొల్లె అరవింద్, అరుణ్, శశి, జగదీష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బదిలీ సహజం

పెద్దవూర : ప్రతి ఉపాధ్యాయుడికి బదిలీ అనేది సహజమైనదని పెద్దవూర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తరి రాము అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 14ఏళ్లుగా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న కుంభా పార్వతి వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు సమసమాజాన్ని తీర్చిదిద్దే సేవకులన్నారు. ఈ సందర్భంగా పార్వతీని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, షబ్బీర్, ఉపాధ్యాయులు వెంకటరమణ, బుల్యా, నరేందర్, చంద్రమౌళి, సీఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం రాము

పర్యవేక్షణ అధికారులు వార్డుల్లో పర్యటించాలి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారులు పర్యటించాలని మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ఆదేశించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాభావా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగు పరిచేందుకు వారంలో మూడు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం వేయడం వలన అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఏమైన సమస్యలు ఉంటే శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డిలకు సమాచారం అందించాలన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : ఈనెల 13,14,15 తేదీల్లో నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక సదస్సును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో కరపత్రం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. శిక్షణకు 200 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, వెంకటేష్, రాకేష్, చరణ్, ఇద్దిరాములు, మంజుల, జ్యోతి, బేగం, రవి, విజయ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి

చింతపల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న కలకత్తాలో జన్మించారన్నారు. దేశ భక్తిగల గొప్ప రాజకీయ వేత్తగా ఆయన ఎదిగారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, వెన్నం శేఖర్, బొడ్డు మహేష్, అభినవ్, కొప్పుల నరేష్, శివర్ల నగేష్, మల్లేష్, రవి, రాజు, మహేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

దాడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

మిర్యాలగూడ అర్బన్ : హోటల్ సిబ్బందిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సీఐ పి. నాగార్జున తెలిపారు. శనివారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం తెలవారుజామున 4:30 గంటలకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన నలుగురు వ్యక్తులు మద్యం సేవించి బైపాస్ రోడ్డులోని ఉషారాణి హోటల్‌కి పరోటా తినేందుకు వచ్చారు. హోటల్ సిబ్బంది ఇప్పుడే డ్యూటీకి వచ్చారని పరోటా చేయడానికి టైం పడుతుందని హోటల్ యజమాని వెంకటేశ్వర్‌రావు చెప్పగా అతడితో గొడవ పడి కూరగాయలు కోసే కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశారు. దీంతో యజమానికి వెంకటేశ్వర్‌రావు తలపై తీవ్ర గాయం అయింది. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నలుగురు నిందుతుల్లో ముగ్గురు నిందుతులైన నాగెళ్ల సురేష్, ఇలుగు ఏడుకొండలు, దామర రాంబాబు లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరోకరు పరారిలో ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, కృష్ణయ్య, కానిస్టేబుల్ బాలకృష్ణ, కళ్యాణ్, రామకృష్ణ, అక్బర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండలంలోని అంజనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మునగ మట్టయ్య శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అంజనపల్లి గ్రామంలో మట్టయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మట్టయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని భరోసా కల్పించారు. కార్యక్రమలో జిల్లా నాయకులు గోపగాని శ్రీనివాస్(బాచి), సాగర్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సువర్ణ, నాయకులు వెంకయ్య, వీరయ్య, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మట్టయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగార్జునసాగర్ : భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ 49వ వర్ధంతి సందర్భంగా శనివారం నందికొండలోని ఆయన నివాసంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు కొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణ, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు వైన్స్ ప్రసాద్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, గాలి రవి కుమార్, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి

హాలియా : పట్టణంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీ వన్‌రామ్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులుమాదిగ, ఓబీసీ మండల సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, సైదులు, పాల్గొన్నారు.

ఎంఈఓఎఫ్ ఆధ్వర్యంలో ..

భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ 49వ వర్ధంతి వేడుకలను శనివారం హాలియా మున్సిపాలిటీలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఈఎఫ్ నాయకులు మందా సైదులురావు గౌతమ్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గడుసు సైదీష్, గార్లపాటి ప్రసాద్, గార్లపాటి చిన్న శేఖర్, కనకరాజు కొండలు, శ్రీరాములు, అంజిబాబు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రామచంద్రాగూడెం వై జంక్షన్ వద్ద ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్, మాదిగ పిపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, తదితరులున్నారు.

దేవరకొండ : భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజా సంఘాల దేవరకొండ డివిజన్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య కోరారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, పొట్ట సుగుణయ్య, ఎర్ర ఆంజనే యులు, ఏసయ్య, ఇద్దయ్య, రఘు రాములు, మహేష్, నరసింహ, శంకర్ ఉన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

పెద్దవూర : బాబూ జగ్జీవన్‌రావు 49వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐతగోని సతీష్, పులిమల జగ్జీవన్, వూర శివ,ఆంజనేయులు, వెంకన్న, చిన్న, అఖిల, గణేష్, ఉదయ్, పవన్, ముత్యాలు, మధు, శివ, శ్రవణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కార్మికశాఖ మంత్రిగా కార్మికుల హక్కుల కోసం పోరాడి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్‌రావు అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెండె అనిల్‌కుమార్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 49వ వర్ధంతి వేడుకలను ఆయన కొంపల్లిలోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కను నాటారు. .

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని వై జంక్షన్‌లో శనివారం బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వసుకుల మట్టయ్య, నాయకులు కాశి, కాంతయ్య, ఈశ్వరచారి తదితరులున్నారు.



నాగార్జునసాగర్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



దేవరకొండలో..



పెద్దవూరలో..



తిరుమలగిరి : కొంపల్లిలో నివాళులర్పిస్తున్న మెండె అనిల్ కుమార్



మిర్యాలగూడ టౌన్: అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ అర్బన్: నివాళులర్పిస్తున్న బీఎల్ఎఫ్ నాయకులు



హాలియా : జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఎఫ్ నాయకులు